# డి ఐ ఇ ఓ గా నాగేశ్వరరావు



**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, మే 29 :** పార్వతీపురం మన్యం జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (డి.ఐ.ఇ.ఒ) గా వై నాగేశ్వరరావు నియమితులయ్యారు. గురువారం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంటర్మీడియట్ విద్య ప్రమాణాలు మెరుగు పరచడం, మంచి ఫలితాలు సాధించడం పట్ల దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

## సబ్ జైల్ ఆకస్మిక తనిఖీ..



**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, మే 29:**
విజయనగరం న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి డా:ఎ. కృష్ణ ప్రసాద్ గురువారం స్థానిక సబ్ జైల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. జైలులో వసతులను పరిశీలించారు. ఖైదీలతో ముఖాముఖి మాట్లాడి పరిస్థితులు పట్ల ఆరా తీశారు. నాణ్యమైన ఆహారం అందుతుందా అని ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం నడుచుకోవాలని ఆదేశించారు. చక్కటి నడవడిక, నైతిక విలువలు వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. జైలు రికార్ధులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ కార్యక్రమంలో అదనపు జడ్జి, 1%ర్% క్లాస్ మేజిస్ట్రేట్ జె. సౌమ్య జోసెఫిన్ పాల్గొన్నారు.

## పేట తాసిల్దార్ కార్యాలయానికి చేరుకున్న ప్రజా పంపిణీ తూనిక మిషన్లు



**పాయకరావుపేట పెన్ పవర్ మే 30:** రాష్ట్ర కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రజలకు ప్రజా పంపిణీ రేషన్ బియ్యం డీలర్ల దుకాణం వద్దనుండే అందించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు సిద్ధం అవుతున్నట్లు ఈరోజు పాయకరావుపేట తాసిల్దార్ కార్యాలయానికి ప్రజా పంపిణీ తూనిక మిషన్ల తీరు తెలుస్తుంది. ఏది ఏమైనాప్పటికీ డీలర్ల వద్ద నుండి రేషన్ తీసుకోవడానికి ప్రజలు సహకరించాలని అధికారులు తెలుపుతున్నట్లు తెలుస్తోంది.

## ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో పోలీసులకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు

### కీలక మావోయిస్టు నేత జూనియర్ హిద్మా అరెస్ట్









**స్టాఫ్ రిపోర్టర్,సీలేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 29:** ఆంధ్రప్రదేశ్-ఒడిశా సరిహద్దులోని కోరాపుట్ జిల్లాలో గురువారం ఉదయం పోలీసులు మరియు మావోయిస్టుల మధ్య తీవ్రమైన ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేత జూనియర్ హిద్మా అలియాస్ మోహన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సమాచారం ప్రకారం, కోరాపుట్ జిల్లా బొయిపర్‌గుడా పోలీస్ స్టేషన్ పరిధిలోని పెటగుడా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు గూడు వేసుకున్నారన్న సమాచారంతో, డిప్యూటీ ఎస్పీ పార్థ కాశ్యప్ నేతృత్వంలో డివిఎఫ్ బలగాలు మరియు కోరపుట్ జిల్లా పోలీసులు సంయుక్త గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం తెల్లవారుజామున ప్రారంభమైన ఈ ఆపరేషన్‌లో, కొండపై మావోయిస్టులు క్యాంపు వేసి ఉన్నట్టు గుర్తించిన పోలీసులు ప్రాంతాన్ని చుట్టుముట్టారు. పోలీసుల చుట్టుముట్టడం గమనించిన మావోయిస్టులు కాల్పులకు దిగగా, పోలీసులు బదులిచ్చారు. కొండ ప్రాంతాన్ని ఆశ్రయించిన మావోయిస్టులు కాల్పులు చేస్తూ తప్పించుకున్నారు.
ఈ కాల్పుల అనంతరం గాలింపు కొనసాగించిన పోలీసులకు ఇద్దరు మావోయిస్టులు తప్పించుకునే ప్రయత్నంలో ఒకరు దొరికారు. వీరిలో ఒకరిని అరెస్ట్ చేయగలిగిన పోలీసులు, అతడిని ఏరియా కమిటీ సభ్యుడు కుంజం హిద్మా అలియాస్ మోహన్‌గా గుర్తించారు. అరెస్ట్ చేసిన జూనియర్ హిద్మా, ఏవోబీ,ఎస్‌జెడ్‌సీ సభ్యుడు కాగా, 'సురేష్ మిలటరీ ప్లాటూన్'లో కీలక స్థానంలో ఉన్న వ్యక్తి అని అధికారులు తెలిపారు. అతడి వద్ద నుండి ఏకే-47 తుపాకీ, 35 రౌండ్లు తూటాలు, 117 ఎలక్ట్రిక్ మరియు నాన్-ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, గన్‌పౌడర్, రేడియో, కత్తులు, విప్లవ సాహిత్యం సహా విస్తృత స్థాయిలో పేలుడు పదార్థాలు మరియు మావోయిస్టు సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనతో ఏవోబీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై భద్రతా దళాలు మరింత అప్రమత్తమయ్యాయి. అటవీప్రాంతాల్లో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## జూన్ 5న సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం.

**మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్..**



**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, మే 29 :** పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో జూన్ 5వ తేదీన సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. వనం మనం కార్యక్రమం క్రింద జూన్ 5న మొక్కలు నాటే కార్యక్రమంపై గురువారం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండు లక్షల మొక్కలు నాటుట లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జిల్లాలో పచ్చదనం శాతం పెంచడమే లక్ష్యమని చెప్పారు. జిల్లాలో 38 శాతం పచ్చదనం ఉందని, దానిని 50 శాతంకు పెంచాలని యోచిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అటవీశాఖ మొక్కలు పంపిణీ చేయాలని, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఉద్యాన శాఖ, అటవీ శాఖ, జలవనరుల శాఖ తదితర శాఖలు కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని ఆయన ఆదేశించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ అధికారి జి.ఏ.పి.ప్రసూన, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## టవర్స్ పూర్తి చేయాలి..

- మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్...




**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, మే 29 :** జిల్లాలో అసంపూర్తిగా ఉన్న మొబైల్ టవర్స్ పనులను తక్షణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. మొబైల్ టవర్స్ నిర్మాణం గృహ నిర్మాణాల పట్టాలపై గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొబైల్ టవర్ల నిర్మాణంకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. జిల్లాలో ఇంకా 16 మొబైల్ టవర్ల నిర్మాణం పూర్తి కావాల్సి ఉందని చెప్పారు. గుమ్మలక్ష్మీ పురం మండలం వడబాయి, కొమరాడ మండలం ఊటకోసు, వనబడి., సాలూరు మండలం సూరపాడు, చోర గ్రామాల వద్ద రహదారుల నిర్మాణానికి పరిపాలన అనుమతులు జారీ చేశామని వాటిని త్వరితగతిన పూర్తి చేసి మొబైల్ టవర్ల నిర్మాణం వేగవంతం కావడానికి చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. పనులు ఆలస్యం చేస్తూ బాధ్యతారహితంగా పని చేస్తున్న వారికి షో కాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. బత్తిలి, కొమరాడ మండలం ఉలికేసు, బదిలీ, టినుకు, సాలూరు మండలం లోనికిభద్ర పనులకు తక్షణం అంచనాలు సమర్పించాలని ఆయన ఆదేశించారు.
అటవీ ప్రాంతంలో ఇప్పటికే నిర్మాణంలో ఉన్న గృహాలకు అటవీ అనుమతులు జారీ చేయుటకు నిబంధనలు పరిశీలించాలని అటవీ అనుమతుల జిల్లా స్థాయి కమిటీ ఇందులో భాగంగా చర్చించింది. 2005 సంవత్సరానికి ముందుగా గ్రామం ఉండాలని జిల్లా అటవీ అధికారి జి.ఏ.పి.ప్రసూన తెలిపారు.
ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా కలెక్టర్ కార్యాలయ విభాగం పర్యవేక్షకులు శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ, బిసి, గిరిజన సంక్షేమ హాస్టల్ సందర్శన..

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, మే 29:**
జిల్లాలోని పలు హాస్టల్స్ ను అదనపు జడ్జి మరియు 1ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె.సౌమ్య జోసెఫిన్ గురువారం సందర్శించారు.
జియ్యమ్మవలస, చినమేరంగిలోని ఎస్సీ, బిసి, గిరిజన సంక్షేమ హాస్టల్స్ లోని వసతులను ఆమె పరిశీలించారు. విద్యార్థులు పడుకునే గదులు, హాస్టల్ పరిసరాలను, బాత్రూంలు, వంట గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. హాస్టల్ రికార్డులను పరిశీలించారు. హాస్టల్స్ పునఃప్రారంభించినప్పుడు మళ్ళీ వస్తానని, అప్పటికి మరమ్మతులు చేయించాలని, ఫ్యాన్లు, లైట్లు సక్రమంగా పని చేసేలా చూడాలని వార్డెన్ శ్రీనివాసరావుకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని, స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని ఆమె పేర్కొన్నారు.

## కంటైనర్ బడ్డీని తొలగించిన టౌన్ ప్లానింగ్ అధికారులు

**టిడిపి నాయకుని అండతో ఫుట్ పాత్ ను ఆక్రమించి పెట్టిన కంటైనర్ బడ్డీని తొలగించిన టౌన్ ప్లానింగ్ అధికారులు**






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మే 29:** విశాఖ తూర్పు నియోజకవర్గం13 వ వార్డు దీనదయాలాపురం సమీపంలో ఫుట్ పాత్ పై టిడిపి నాయకుని ప్రోత్బలంతో ఏర్పాటుచేసిన కంటైనర్ బడ్డీని మధురవాడ జోన్ 2 టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు. ఫుట్ పాత్ పై దీనదయాలపురం ప్రాంతంలో కంటైనర్ బండి ని గత కొద్ది నెలల క్రితం ఆక్రమించారని, ఈ కంటైనర్ పై పలు పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించి కంటైనర్ బడ్డీని అక్కడి నుండి తమ సిబ్బందితో బడ్డీని తొలగించి స్వాధీన పరచుకోవడం జరిగిందని జోన్ 2 టౌన్ ప్లానింగ్ అధికారి బాలరాజు తెలియజేశారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సన్నాహాలు

**31న బీచ్ రోడ్లో మూడు వేల మందితో సూర్య నమస్కారాలు**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మే 29 :** విశాఖ వేదికగా జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సన్నాహాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయుష్ విభాగం, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం మూడు వేల మందితో సూర్య నమస్కారాలు చేయనున్నట్లు ఆయుష్ విభాగం రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మీ భాయి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్.కె. బీచ్ రోడ్లోని కాళీమాత ఆలయం ముందు భాగంలో గురువారం ఉదయం 6.00 నుంచి 7.00 గంటల వరకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి అన్ని యోగా అసోసియేషన్ ల వారికి సమాచారం అందించామని, వారితో పాటు సాధారణ పౌరులు కూడా భాగస్వామ్యం అయ్యేలా చర్యలు చేపడుతున్నామని చెప్పా రు. కార్యక్రమంలో నగర ప్రజలు, వివిధ సంస్థల సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వైయస్సార్సీపి గూటికి చేరిన జనసేన కార్యకర్తలు

**తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు సమక్షంలో వైసీపీ కండువా కప్పుకున్న 13 వ వార్డు జనసేన కార్యకర్తలు**



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మే 29:** విశాఖ తూర్పు నియోజకవర్గం 13 వ వార్డు నుంచి,25 మంది జనసేన కార్యకర్తలు,ప్రసంగి వాసు(కేబుల్)నాయకత్వంలో గురువారం వైఎస్ఆర్సిపి తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు సమక్షంలో వైయస్సార్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆయన ఆహ్వానించారు. కార్యక్రమంలో వెంకట్ ,రాంబాబు, శ్రీనివాస్ ,రాజేష్,సింహాచలం,దాసు,కృష్ణ,శివ,నాగరాజు,దుర్గా,న ాగమణి మరియు ఇతరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా మొల్లి అప్పారావును తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త గా అధిష్టానం నిర్మించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం మే 29** :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రం లోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరి మితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల గురువారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తు తం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తి స్తుందని ఆ ప్రకటనలో సమాచార పౌర సం బంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల తెలియజేశారు.

# ఒక్క రోజునే డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో

- రూ.6.90 లక్షలు జరిమానగా చెల్లించిన 69మంది వాహనదారులు,
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,
- మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదా రులపై విస్తృతమవుతున్న పోలీసు తనిఖీలు



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, మే 29.** :మద్యం సేవించి పట్టుబడితే రూ.10వేలు జరిమానా లేదా జైలుశిక్ష విధిస్తున్న న్యాయ స్థానాలు ఒక్క రోజునే డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో రూ.6.90 లక్షలు జరిమానగా చెల్లించిన 69మంది వాహనదారులు,మద్యం సేవించి వాహనాలు నడిపి, పట్టుబడిన వాహనదారులు ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానాను విజయ నగరం అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజి స్ట్రేట్ ఎం.ఎస్.హెచ్.ఆర్. తేజ చక్రవర్తి విధిం చారని జిల్లాఎస్పీ వకుల్ జిందల్ మే 29న తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశా లతో విజయనగరం ట్రాఫిక్ సిఐ సూరి నాయు డు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, మద్యం సేవించి, వాహనాలు నడిపిన వారిపై 69 కేసులు నమోదు చేసి, విజయనగరం అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి వద్ద హాజరుపర్చగా,మెజిస్ట్రేట్ ఎం.ఎస్.హెచ్.ఆర్. తేజ చక్రవర్తి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం 69 మందికి రూ.6.90 లక్షలను జరిమానగా విధించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.మద్యం మత్తులో వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురవ్వడం లేదా ఇతర వాహనాలను ఢీ కొట్టి ప్రమాదాలకు కారకులవుతున్నారన్నారు. ఈ తరహా వాహనదారులను కట్టడి చేసేందుకు, ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతీ రోజూ నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగులో భాగంగా ప్రత్యేకంగా డ్రంకన్ డ్రైవ్ చేపట్టి, డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతూ, మద్యం సేవించి, వాహ నాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.


# ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలను జప్తు చేయాలని పేసా కమిటీ వినతి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల పరిధిలో ప్రభుత్వ భూములు ఆక్రమించబడుతున్నట్లు పేసా కమిటీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గురువారం గూడెం కొత్తవీధి మండల తహసీల్దార్ కార్యాలయంలో మండల పేసా కమిటీ అధ్యక్షుడు కొర్ర బలరాం ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్లు సీతారాం, దుమంతి సత్యనారాయణ,ఆర్ఐ మహాదేవ్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ ఏప్రిల్ 24న ఎమ్మార్వో కార్యాలయంలో ఇప్పటికే ఒక వినతి పత్రం అందజేశామని, దానిపై ఇప్పటివరకు ఎంతవరకు చర్యలు తీసుకున్నారో తెలపాలని కోరారు.మండల కేంద్రం మరియు ప్రధాన రహదారి (ఆర్ అండ్ బి రోడ్డు) వద్ద ఉన్న పలు గ్రామాలలో ప్రభుత్వ భూములు ఆక్రమించబడ్డాయని పేర్కొంటూ వాటిని గుర్తించి తక్షణమే జప్తు చేయాలని విజ్ఞప్తి చేశారు.మండల పేసా గౌరవ అధ్యక్షులు గొర్లె వీర వెంకట్ తహసీల్దార్‌ను చరవాణి ద్వారా సంప్రదించి, ప్రభుత్వ చర్యల పురోగతిని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహాదేవ్, పేసా ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు, కోశాధికారి లకే రామచంద్రుడు, కార్యదర్శి గబులంగి గణేష్,పేసా కమిటీ సభ్యులు చెర్రికి బాలరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ పంచాయతీల పేసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు అయిన కొయ్యం ఇమ్మానియేల్, కిలో సింహాచలం, తగ్గి సోమరాజు, ఊలం బాబురావు,లొంజా మురళి, దారకాని సత్యబాబు, రీమేల కోటి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# కార్యకర్త కుమార్తె ఫీజుకు వాసుపల్లి రూ.12000లు ఆర్థికసాయం

- రాష్ట్రంలో కుంటిపడిన విద్యా, వైద్యం పథకాలు
- తన వర్గం అభివృద్ధి కోసం భ్రమరావతిలో మునిగిపోయిన బాబు
- చంద్రబాబుకు సీఎంగా కొనసాగే అర్హత లేదు
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 29** :విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్య ప్రదాతగా సేవలందిస్తున్న మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజ కవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ గురువారం కార్యకర్త కుమార్తెకు రూ.12000 ఆర్థిక సాయం చేశారు. ఆసీలమెట్ట కార్యాల యంలో 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి సమక్షంలో గురువారం ఆ వార్డు బూతు ప్రెసిడెం ట్ అంబటి అప్పలరాజు కుమార్తె స్రవంతి ఇంటర్లో చేరేందుకు రూ.12,000 ఫీజును తన సొంత నిధులిచ్చి ప్రోత్సహించారు. ప్రజలే కాదు కార్యకర్తలు కూడా దేవుళ్ళుగా భావిస్తూ ఓ పక్క పార్టీ బలోపేతం తో పాటు తన సేవ ను విస్తృ తం చేస్తున్న వాసుపల్లి గణేష్ కుమార్ ప్రశంస లుఅందుకుంటున్నారు.ఈ సందర్భంగా వాసుప ల్లి గణేష్ కుమార్ కి అందించిన సహకారానికి వారు కృతజ్ఞతలు తెలియాజేశారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లా డుతూ దివంగత నేత రాజశేఖరరెడ్డి, తనయు డు జగన్మోహన్ రెడ్డి,పేదలకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్య, వైద్యాన్ని పేదలకు అందించారన్నారు. ఈ రెండు కల్పిస్తే ప్రజలు ఆర్థికంగా బలోపేతం అవుతారని, తద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధించవచ్చునన్నారు. కానీ ముఖ్యమంత్రిగా అందలం ఎక్కిన చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతను, విద్యార్థుల్ని మోసం చేస్తే వారి తిరుగుబాటును కూటమి తట్టుకోలే దని హెచ్చరించారు. మహిళలకు ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ లో ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేకపోతున్నా చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమం త్రి పదవిని జనసేన పవన్ కళ్యాణ్ కానీ బిజెపి కానీ అదరోహించాలన్నారు. ప్రజా సంక్షేమ పాలన, అభివృద్ధి అంటే జగన్మోహన్ రెడ్డి నీ చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు అవినీతిరహి తంగా ప్రజల ఖాతాల్లో చేరవేసిన ఘనత జగనన్నదేనన్నారు. కానీ చంద్రబాబు కేవలం తన వర్గం చౌదరీలకు మాత్రమే బలోపేతం చేసే భ్రమరావతి నిర్మాణంలో మునిగిపోయారన్నా రు. ఇక పేదలకు ఇచ్చిన హామీలు కానీ, రాష్ట్ర అభివృద్ధి వదిలి రెడ్ బుక్కు రాజ్యాంగం నడు పుతున్న నారా లోకేష్ ప్రశ్నిస్తున్న వైఎస్ఆర్సిపి వర్గంపై అక్రమ కేసులు బనాయించడం దు ర్మార్గమన్నారు. ప్రజలు ఒక సంవత్సరం పాల నలోనే విసుగిపోయారని, వచ్చే వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తారని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల భరత్, ఎర్నిమాంబ టెంపుల్ చైర్మన్ లండా రమణ, వైసీపీ సీనియర్ నాయకుడు లింగం శ్రీను, సౌత్ చేనేత విభాగం అధ్యక్షురాలు కాకి పద్మ, 35వార్డు అధ్యక్షుడు అలుపున కనక రెడ్డి,39 వార్డు %ఎ% బూత్ కమిటీ అధ్యక్షుడు ముజుబ్ ఖాన్, 30వ వార్డ్ ఇంచార్జ్ దశమంతు ల చిన్ని, దూడ అప్పారావు, సూరడా లక్ష్మణ్ రావు, వాసుపల్లి రాజు, చింతకాయల వాసు, గనగళ్ళ రామరాజు, చింతకాయల వాసు, చేపల రాజు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ వేసవి కాలంలో పశుపక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచాలి





- విపత్తులు సమయం లో సహాయక కార్యక్రమం లో ఎన్ సి సి పాత్ర కీలకం
- మన పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత
- విశాఖ ను హరిత నగరంగా తీర్చిదిద్దుదాం
- సమస్త జీవరాశిని కాపాడుకుందాం
- పర్యావరణ హితంగా జీవించుదాం ఎల్.టి. కల్నల్ నీరజ్ కుమార్, కమాండింగ్ ఆఫీసర్, 13 వ బెటాలియన్ ఎన్ సిసి ఆంధ్ర ప్రదేశ్.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మే 29** :మన పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత అని ఆంధ్ర ప్రదేశ్ ఎన్ సిసి 13 వ బెటాలియన్ ఎల్ టి కల్నల్, కమాండింగ్ ఆఫీసర్ నీరజ్ కుమార్ అన్నారు. గురువారం ఉదయం విశాఖపట్నం జిల్లా రుషికొండ లోని గాయత్రి విద్యా పరిషత్ సమావేశ మందిరంలో ఎన్ సీసీ వార్షిక శిక్షణ శిబిరం (ఎటిసి-4) కార్యక్రమాల్లో భాగంగా గ్రీన్ క్లైమేట్ టీం, జీవీఎంసీల తో కలసి హరిత విశాఖ సాధించడం కోసం మాట్లాడారు. విశాఖ ను హరిత నగరంగా తీర్చిదిద్దడానికి ఎన్ సీసీ కూడా పూర్తిస్థాయిలో కృషి చేస్తుందన్నారు. సమస్త జీవరాశిని కాపాడుకోవడం కోసం తమ వంతు కృషి చెయ్యాలని కోరారు. ప్రతి ఎన్ సీసీ క్యాడెట్ పర్యావరణ హితంగా జీవించాలని పిలుపునిచ్చారు.జి విఎంసి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్ మాట్లాడుతూ నగరం లో పారిశుధ్యం కోసం తాము చేస్తున్న కృషిని వివరించారు. కాలువల్లో చెత్త వేయడం వల్ల జరిగే అనర్థాలు వివరించా రు. విద్యార్థులు చెత్త నిర్వహణ గురించి నగరం లోని సమస్త ప్రజానీకానికి అవగాహన కల్పించేం దుకు కృషి చెయ్యాలి అని కోరారు.ఆరు వందల మంది ఎన్ సి సి క్యాడెట్స్ అంటే 600 కుటుం బాలకు అవగాహన కల్పించేందుకు తనను ఆహ్వానించడం ఆనందదాయకం అని అన్నారు.

జి విఎంసి సస్టైనబుల్ రిజిలియన్స్ యూనిట్ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ స్వప్న మాట్లాడుతూ విపత్తులు సమయం లో సహాయక కార్యక్రమం లో ఎన్ సి సి పాత్ర కూడా కీలకంగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరూ వేసవి కాలంలో పశుప క్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచాలని అన్నారు. పిచ్చుకల సంతతిని పెంపొందించేం దుకు గూళ్ళు ఏర్పాటు చేయాలని, ధాన్యం కంకుల కుచ్చులు తయారు చేసి అనువైన ప్రదేశం లో ఏర్పాటు చేయాలి అని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, ఎస్ ఆర్ యు- జీవీఎంసీ ప్రాజెక్ట్ ఇంజనీర్ దాట్ల వివేక్ వర్మ, డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టనెంట్ కల్నల్ స్వర్ణిం , సుబేదార్ మేజర్ శ్రీనివాస్, సుబేదార్ సుహాన్ సింగ్, సునీల్ సింగ్ రవీంద్రసింగ్ , అసోసియేట్ ఎన్‌సిసి అధికారులు కెప్టెన్ లు భాస్కర్ అనంత రావు, ఎ. కళ్యాణ్ అశోక్, ఉమా నాగేశ్వరి, చీఫ్ ఆఫీసర్ వి లత, లెఫ్టినెంట్ లు బి.సన్యాసిరా వు,సన్యాసి నాయుడు,ఎన్ సి సి థర్డ్ ఆఫీసర్స్ వెంకట్, నిమ్మకాయల భాస్కర్, వేదిక, పి.ఐ సిబ్బంది, గ్రీన్ వాలంటీర్లు జె రాజేశ్వరి, ఐ కృష్ణ కుమారి జె రవి తేజ, ఎస్ ఆర్ యు ప్రతినిధి మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ పంచాయతీ కమిటీల ఏర్పాటు పట్ల చర్యలు వేగవంతం

- పాడేరు అసెంబ్లీ కోర్ కమిటీ సభ్యులు గొర్లె వీర వెంకట్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 29:**రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జనసేన పార్టీ పాడేరు నియోజకవర్గంలో పంచాయతీ కమిటీల ఏర్పాటుకు వేగంగా చర్యలు చేపట్టింది. పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు, నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య మార్గదర్శనంలో ఈ ప్రక్రియ కొనసాగుతోంది.ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గం కోర్ కమిటీ సభ్యులు గొర్లె వీరవెంకట్, కొయ్యం బాలరాజు మాట్లాడుతూ – “రాజకీయ మార్పు కోసం తహతహలాడుతున్న యువత గిరిజన ప్రాంతాల్లో ప్రతి గ్రామంలోనూ ఉన్నారు. జనసేన సిద్ధాంతాలతో ముందుకు సాగేందుకు ఆసక్తి చూపుతున్న యువతను సంఘటితం చేసి, వారిని నాయకత్వ పాత్రల్లోకి తీసుకురావడమే మా లక్ష్యం. ఈ దిశగా గ్రామ పంచాయతీ కమిటీల ఏర్పాటుతో పాటు యువ నాయకులను సన్నద్ధం చేస్తున్నాం” అని తెలిపారు. ప్రతి పంచాయతీలో కమిటీల ఏర్పాటు, అధ్యక్షులు – ఉపాధ్యక్షుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని, స్థానిక ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేయడం కోసం పూర్తి ప్రణాళిక రూపొందించామని వీరవెంకట్ తెలిపారు.గూడెం కొత్తవీధి మండలంలో జనసేనకు కేటాయించిన స్థానాలన్నింటినీ గెలుచుకోవడంతో పాటు, కూటమి భాగస్వామ్యంతో 16 పంచాయతీలను కైవసం చేసుకునే లక్ష్యంతో చర్యలు చేపట్టామన్నారు.ఆ దిశగా కార్యాచరణ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.




# గృహ నిర్మాణం వేగవంతం చేయండి..

**గృహనిర్మాణ సంస్థ జనరల్ మేనేజర్ వెంకట రమణ..**

**కురుపాం /సాలూరు, పెన్ పవర్, మే 29** : గృహ నిర్మాణం వేగవంతం చేయాలని గృహ నిర్మాణ సంస్థ జనరల్ మేనేజర్ వెంకటరమణ కోరారు. గురువారం సాలూరు మున్సిపాలిటీలో గుమడాం 4, 5 లే-ఔట్ లలో సందర్శించారు. ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయాన్ని సైతం అందించిందని ఆయన పేర్కొన్నారు. అదనపు సహాయం పొందిన లబ్ధిదారులు మరింత వేగవంతం చేయాలని పేర్కొన్నారు. నిర్మాణాలు పూర్తి చేయకపోతే నిబంధనల మేరకు రద్దు చేసే అవకాశాలు ఉంటాయని ఆయన తెలిపారు.1550 లబ్దిదారులకు అదనపు సహాయం పొందారని ఆయన చెప్పారు. జూన్ 10వ తేదీ లోగా బేస్మెంట్ స్థాయి నుండి బేస్మెంట్ స్థాయి నుంచి లింటెల్ స్థాయికి, లింటెల్ స్థాయి నుండి



పైకప్పు వేసే స్థాయికి దశలు మారే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజినీర్ జి.సోమేశ్వర రావు, సాలూరు మున్సిపాల్ కమీషనర్ కృష్ణా రావు, హౌసింగ్ సిబ్బంది, పాల్గొన్నారు.

# గబులంగి కృష్ణంరాజు మాస్టారు ప్రథమ వర్ధంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్

విజేతలకు బహుమతుల అందజేత



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 29:**మొండిగడ్డ పంచాయతీ తోటల గొంది గ్రామంలో కీర్తి శేషులు గబులంగి కృష్ణంరాజు మాస్టారు యొక్క ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థంగా టెన్నిస్ బాల్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించబడింది. ఈ టోర్నమెంట్‌ను గబులంగి వారి కుటుంబ సభ్యులు సమర్పణగా నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో మొత్తం పలు గ్రామాల నుండి టీములు పాల్గొనగా, తోటల గొంది గ్రామస్థుల లోకల్ టీం ప్రథమ బహుమతిని గెలుచుకుంది. వీరికి ?12,000 నగదు బహుమతితో పాటు మెమెంటో అందజేయబడింది. ద్వితీయ బహుమతిని ఎబులం కొడిసింగి గ్రామం గెలుచుకొని ?6,000 నగదు బహుమతి మరియు మెమెంటోను అందుకుంది. తృతీయ బహుమతిగా వీరవరం గ్రామానికి ?3,000 నగదు బహుమతితో పాటు మెమెంటో ప్రదానం చేయబడింది.అలాగే “బెస్ట్ టీం అవార్డు” ఈతల బంద గ్రామానికి దక్కింది. వారికి ?1,000 నగదు బహుమతి మరియు మెమెంటో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని గబులంగి మాస్టారు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, మరియు తోటల గొంది గ్రామస్థుల సమిష్టి భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించారు. బహుమతులను గబులంగి బ్రదర్స్ మరియు సూపర్ సర్పంచ్ హరిబాబు, కృష్ణంరాజు సతీమణి దుర్గాదేవి చేతులమీదుగా అందించటం జరిగింది. మాస్టారు గారి సేవలు, స్ఫూర్తిదాయక జీవితం, విద్యారంగానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

# ఎస్‌హెచ్‌జి గ్రూపుల బ్యాంక్ లింకేజీ, వ్యాపార అభివృద్ధిపై సమీక్ష సమావేశం

- ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 29:**కలెక్టర్ ఆదేశాల మేరకు డి.ఆర్.డిఎ సిబ్బంది, ఏపీఎంను, సిసి లను కలుపుకొని సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో బ్యాంక్ లింకేజీ ద్వారా ఎస్‌హెచ్‌జి గ్రూపులకు రుణాల మంజూరు, గ్రూపుల వ్యాపార అభివృద్ధి మరియు శ్రీనిధి ద్వారా లభిస్తున్న రుణాలపై సమీక్ష చేయబడినది.ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం, ఏప్రిల్ నుండి ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 1,096 గ్రూపులు ఉన్నారు.ఈ ఏడాది బ్యాంక్ లింకేజీకి లక్ష్యంగా 850 గ్రూపులను టార్గెట్ చేయగా, ఇప్పటివరకు 12 గ్రూపులకు రూ.78 లక్షల మేర రుణాలు మంజూరు అయ్యాయి.వ్యాపార అభివృద్ధి కోసం 50 గ్రూపులను లక్ష్యంగా పెట్టగా, 23 గ్రూపులకు రూ.23 లక్షల రుణాలు ఇప్పటివరకు మంజూరు చేయబడ్డాయి. శ్రీనిధి లోన్లు మొత్తం టార్గెట్ రూ.3 కోట్లు కాగా, కొంతమంది గ్రూపులు రుణాలను తిరిగి చెల్లించకపోవడం వల్ల కొన్ని బ్యాంకుల్లో ఎన్.పి.ఎ (నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్)గా మారినట్లు పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు గ్రూపులే స్వయంగా రికవరీకి సహకరించాలని సూచించబడినది.సమీక్షలో ఏపీఓ సూర్యారావు,సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# తొలి రోజు యోగా శిక్షణ తరగతులు ఉత్సాహంగా సాగాయి.

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 29 :** యోగాంధ్ర -2025 వేడుకల్లో భాగంగా గురు వారం జిల్లాలోని సచివాలయాల పరిధిలో నిర్వహించిన తొలి రోజు యోగా శిక్షణ తరగతు లు ఉత్సాహంగా సాగాయి. ఒక్కో సచివాల యం పరిధిలో మూడు ప్రాంతాలు గుర్తించి 9 మంది ట్రైనర్ ఆఫ్ ట్రైనర్లకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ అందజేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో ఉద్యోగులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తరీదు పొందారు. శుక్రవారం, శనివారం కూడా శిక్షణ తరగతులు జరగనున్నాయి. తదుపరి దశలో వీరంతా సాధారణ పౌరులకు శిక్షణ అందజేస్తారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శిక్షణ తరగతుల ప్రక్రియను జిల్లా క్రీడా అధికారిణి జూన్ గ్యాలియట్, ఆయుష్ విభాగం రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మీ భాయి పర్యవేక్షిం చారు.



## స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో ఖాళీల భర్తీకి ప్రొవిజినల్ మెరిట్ లిస్టు

ప్రముఖ అధికారులు మౌఖిక పరీక్షలకు హాజరు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మే 29:** స్త్రీ, శిశు సంక్షేమ శాఖలోని వివిధ విభాగాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రొవిజినల్ మెరిట్ లిస్టు రూపొందించి జిల్లా కలెక్టర్‌కు సమర్పించినట్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. సూర్య లక్ష్మి తెలిపారు.సోషల్ వర్కర్, ఔట్ రీచ్ వర్కర్, మేనేజర్, డాక్టర్, సైకో సోషల్ కౌన్సిలర్, సెక్యూరిటీ గార్డ్, ఎడ్యుకేటర్ వంటి పదవులకు దరఖాస్తు చేసిన అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన అనంతరం అర్హులుగా గుర్తించిన వారికి మౌఖిక పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు.ఈ మౌఖిక పరీక్షల ఆధారంగా రూపొందించిన ప్రొవిజినల్ మెరిట్ జాబితాను జిల్లా కలెక్టర్‌కు పంపించామని, ఆయన ఆమోదం పొందిన వెంటనే నియామక పత్రాలు జారీ చేస్తామని సూర్య లక్ష్మి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ప్రత్యేక ఉప కలెక్టర్ ఎం.వి.ఎస్. లోకేశ్వర రావు, డీఎస్పీ షేక్ సహబాజ్ అహ్మద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## నేడు పాడేరులో జాబ్ మేళా యువత సద్వినియోగం చేసుకోండి

జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి డాక్టర్ పి.రోహిణి



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మే 29:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యం లో స్థానిక పాడేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణం నందు ఈ నెల 30 వ తారీఖు శుక్రవారం రోజున జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్.పి.రోహిణి ఒక ప్రకటన లో తెలిపారు.ఈ జాబ్ మేళా లో దాదాపు ఎనిమిది ప్రసిద్ధ కంపెనీలు పాల్గొంటున్నాయి దాదాపు 500 పై చిలుకు కొలువులు వున్నట్లు తెలిపారు. దీనికి 5వ తరగతి నుండి పదవ తరగతి,జిఎన్ఎం,ఎఎన్ఎం మరియు ఐటిఐ, డిప్లొమా ఏదైనా డిగ్రీ ఉత్తీరు?లైన అభ్యర్థులు హర్హులని తెలిపారు.ఆసక్తి వున్న 18 నుండి 40 సంవత్సరాలు గల నిరుద్యోగ యువతీ యువకులు స్థానిక పాడేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆధార్ కార్డు మరియు బయో డేటా తొ పాటు తను చదువుకున్న ధ్రువ పత్రాలతో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 6302636174 లేదా 9949927899 నెంబరులను సంప్రదించ వచ్చని తెలిపారు.

## జంఝావతి బాధిత గ్రామాలలో బైక్ యాత్ర...






- నేడు జరగనున్న జంఝావతి జలహారతిలో పాల్గొనాల ని పిలుపు
- జంఝావతి సాధనకు కలిసి రావాలన్నా జంఝావతి సాధన సమితి ప్రతినిధులు..

**కురుపాం / పార్వతీపురం :పెన్ పవర్, మే -29**

పార్వతీపురం మన్యం జిల్లా, కొమరాడ మండలం, రాజ్యలక్ష్మి పురం గ్రామ సమీపంలో గల జంఝావతి బాధిత గ్రామాలలో గురువారం జంఝావతి సాధన సమితి ప్రతినిధులు బైక్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం పార్వతీపురం లోని రాయగడ రోడ్డు వివేకానంద కాలనీ వద్దగల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి బైకు యాత్రను జంఝావతి సాధన సమితి కార్యాచరణ కన్వీనర్ మరిశర్ల మాలతి క ృష?మూర్తి ఆ సమితి ప్రతినిధులు వంగల దాలి నాయుడు, పాలక రంజిత్ కుమార్, ఈవి నాయుడు, తీళ్ళ గౌరీ శంకరరావు, వారణాసి శ్రీహరి, చుక్క చంద్రరావు, సిగడం భాస్కరరావు, ఎన్.బాలరాము, మేడిశెట్టి రామచంద్రరావు, చల్లారపు వెంకట నాయుడు తదితరులతో కలిసి బైక్ యాత్రను ప్రారంభించారు. కొమరాడ మండలంలోని శివిని, విక్రమపురం, అర్తాం, స్వామి నాయుడు వలస, గంగ రేగువలస, జంఝావతి జంక్షన్, రాజ్య లక్ష్మీపురం, కంది వలస, కుమ్మరి గుంట, కొత్త కంభవలస, అంకుళ్ళ వలస, సుందరాపురం తదితర గ్రామాలలో బైక్ యాత్రను నిర్వహించారు. ఈ సందరరేగా వారు ఆయా గ్రామాల సర్పంచులు పెద్దలతో మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా మనల్ని ఊరిస్తున్న జంఝావతి పూర్తిస్థాయి ప్రాజెక్టు సాధనకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రైతులంతా ముక్తకంఠంతో జంఝావతి కావాలని ఎలుగెత్తి కోరితే ప్రభుత్వాలు దిగివచ్చి జంఝావతి ప్రాజెక్టును పూర్తిచేస్తాయన్నారు. ఒడిస్సాలో, ఆంధ్రప్రదేశ్లో, కేంద్రంలో అనుకూల ప్రభుత్వాలు ఉండటంతో ఈసారి జంఝావతి ప్రాజెక్టు పూర్తిస్థాయిలో సాధించేందుకు అవకాశం ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలకు చెందిన నాయకులు, రైతు, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల ప్రతినిధులు, యువత, మహిళలు, రైతు, రైతు సంఘాలు, రైతు కూలీ సంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. జంఝావతి సాధన కోసం ఈనెల 30న ఉదయం 9 గంటలకు జంఝావతి ప్రాజెక్టు వద్ద చేపట్టబోయే జల హారతి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే సిపిఐ, కాంగ్రెస్ తదితర పార్టీలు జంఝావతి సాధన సమితి కి తమ మద్దతు ప్రకటించాయన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని పూర్తిస్థాయి ప్రాజెక్టును సాధిస్తే ఈ ప్రాంతం వెనుకబాటు తనం పోతుందని, వలసలు నివారించబడతాయన్నారు. ముఖ్యంగా పేదరికం పోతుందన్నారు. కాబట్టి అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## 10 మంది విద్యార్థులను నారాయణ గ్రూప్ తరపున దత్తత



పి 4 స్ఫూర్తితో విద్యార్థుల దత్తత గంటా రవితేజ

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మే 29 :** నెల్లూరులోని ప్రభుత్వ వి.ఆర్. హైస్కూల్ ను ఆధునీకరణ పనులను నారాయణ గ్రూప్ డైరక్టర్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ గురువారం పరిశీలించారు. స్కూల్ లో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కొరవడడంతో మంత్రి పి.నారాయణ చొరవ తీసుకుని భవనం అధునీకీకరించడానికి నిధులు మంజూరు చేయించారు. క్లాస్ రూమ్స్ లో అవసరమైన బెంచీలు, డిజిటల్ బోర్డులు ఇతర మౌలిక సౌకర్యాలను కల్పించే బాధ్యత ను నారాయణ విద్యా సంస్థలకు అప్పగించారు. 10 మంది విద్యార్థులను నారాయణ గ్రూప్ తరపున దత్తత తీసుకున్నారు. ఈ విద్యా సంవత్సరానికి స్కూల్ ను సిద్ధం చేసేలా నారాయణ గ్రూప్ డైరక్టర్ శరణి ఈ ఆధునీకరణ పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. వి.ఆ ర్. స్కూల్ ను సందర్శించిన సందరరేగా గంటా రవితేజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడి పి 4 ఆలోచనను స్ఫూర్తిగా తీసుకుని భీమిలి నియోజకవర్గంలోని ప్రభుత్వ స్కూల్స్ లోని విద్యార్థులను దత్తత తీసుకోను న్నట్టు తెలిపారు. ఏ స్కూల్స్ లో, ఎంతమందిని దత్తత తీసుకోవాలనేది స్థానిక నాయకులతో చర్చించి నిర?యం తీసుకుంటామని పేర్కొన్నా రు. వి.ఆర్. స్కూల్ లో జరుగుతున్న పనుల నాణ్యత ప్రమాణాల పట్ల సంత ృప్తిని వ్యక్తం చేశారు.

# ఆధార్ లింక్ తప్పనిసరి పోస్టల్ అధికారులు స్పష్టీకరణ

**చింతపల్లి పెన్ పవర్ మే 28 :-** అనకాపల్లి డివిజన్ పరిధిలో తపాల ఖాతాలకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేసినట్లు డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ చుక్క శ్రీనివాసరావు తెలిపారు. మొత్తం 45 తపాల కార్యాలయాలు, 2 ప్రధాన తపాల కార్యాలయాలు, 559 శాఖ తపాల కార్యాలయాల్లో ఆధార్ లింకింగ్ కార్యక్రమం వేగంగా కొనసాగుతున్నదని చెప్పారు. డెబిట్ బెనిఫిట్ ట్రాన్సారే (డిబిటి) పథకాల లబ్ధిదారుల తపాల ఖాతాల్లో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ పిసిఐ) లింకు లేకపోవడం వల్ల ప్రభుత్వ నిధులు జమ కాకుండా అవరోధం ఏర్పడుతోందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉపకార వేతనాలు వంటి పథకాలు వచ్చే నెల నుంచే అమలులోకి రానుండగా, ఇంకా సుమారు మూడు లక్షల మంది లబ్ధిదారులు తమ ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేయలేదని వివరించారు. ఈ పరిస్థితిలో లబ్ధిదారులందరూ తక్షణమే తమకు సమీపంలోని తపాల కార్యాలయాల ద్వారా ఆధార్ అనుసంధానం పూర్తి చేయాలని సూచించారు. లేదంటే ప్రభుత్వ సహాయం అందడంలో జాప్యం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. తపాల ఖాతాకు ఆధార్ లింకింగ్ చేయలేని వారు, ప్రత్యామ్నాయంగా ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ (ఐపిపిబి) ఖాతా ప్రారంభించుకొని



ప్రయోజనం పొందవచ్చని ఆయన సూచించారు

## పేటలో ఘనంగా 20వ వార్డ్ మెంబర్ సతీష్ కుమార్తె పుట్టినరోజు వేడుకలు



**పాయకరావుపేట పెన్ పవర్ మే 30:** పాయకరావుపేట గ్రామపంచాయతీ 20వ వార్డు మెంబర్ తుమ్ములు పెల్లి సతీష్ చిన్న కుమార్తె రిషిక పుట్టినరోజు వేడుకలు స్థానిక దుర్గ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు తుని రూరల్ తొలితరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మోర్తా అబ్బులు ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మోర్త అబ్బులు మాట్లాడుతూ పుట్టినరోజు అనేది ఆత్మ గౌరవాన్ని పెంపొందించుకోవడానికి చేసుకునే ఒక గొప్ప కార్యక్రమంని చిన్నారి ప్రోత్సహించడం సమాజానికి ఉపయోగపడేవారుగా తయారు చేయడం తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యూత్ అధ్యక్షులు తుమ్మలపల్లి పండు, ఈతలపాక అప్పారావు, ఏడిద సురేంద్ర, టి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## 31న జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మే 29 :**

జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం 31న కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నివారణ) చట్టం, 1989 మరియు నియమాలు, 1995 సమీక్షకు హాజరు కావడానికి కావాల్సిన సమాచారం మొత్తం నివేదిక రూపంలో సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నూతన సభ్యులును ఎన్నుకోవడం జరుగుతుంది అన్నారు.

## చౌకధరల డిపోలలో స్టాక్ వెరిఫికేషన్, ఈ-పాస్ యంత్రాల పరిశీలన





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని పలు ప్రజా పంపణీ చౌకధరల డిపోలలో స్టాక్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా డిపోల వద్ద ఉన్న ఈ-పాస్ యంత్రాల పనితీరును కూడా తాహసిల్దార్ టి.రామకృష్ణ అధికారులు పరిశీలించారు. జూన్ 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ప్రత్యేక పంపణీ కార్యక్రమంలో భాగంగా, పదిహేడు రోజుల పాటు ప్రతి రోజు ఉదయం మరియు సాయంత్రం సమయాల్లో డిపోల వద్ద నిత్యావసర రేషన్ సరుకుల పంపిణీ జరగనుంది.ఈ కార్యక్రమానికి మండల స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.ఈ పరిశీలనలో తహశీల్దార్ టి.రామకృష్ణ తో పాటు ఇన్స్పెక్టర్ లీగల్ మెట్రాలజీ కే. తర్నరాజు కూడ పాల్గొని సరఫరా మరియు పంపిణీ విధానాలను సమీక్షించారు.

## అనాథ, నిరాశ్రయ బాలలకు ఆధార్ కార్డులు

జూన్ 25 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక సర్వే



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 29:** అనాథ మరియు నిరాశ్రయ బాలల గుర్తింపు, వారికి ఆధార్ కార్డులు జారీ చేసే కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లాలో చేపడుతున్నట్టు జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ అధ్యక్షులు జస్టిస్ చిన్నంశెట్టి రాజు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మే 25 నుండి జూన్ 25 వరకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. అన్ని మండలాల్లో ఈ సర్వే నిర్వహించి, ఆయా మండల కేంద్రాలలో తహసీల్దార్ పర్యవేక్షణలో ఆధార్ కార్డులు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ సర్వేలో అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు,ఎఎన్ఎంలు, విద్యాశాఖ సిబ్బంది, సచివాలయం, పోలీస్, రెవిన్యూ శాఖ, ఎన్.జి.ఓ లు భాగస్వాములవుతారని తెలిపారు.ఈ గుర్తింపు ఆధారంగా అర్హత కలిగిన పిల్లలకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందజేయనున్నారు.ఈ నేపథ్యంలో ప్రజలు తమ ప్రాంతాల్లో ఉన్న అనాథ మరియు నిరాశ్రయ బాలల గురించి సమీప అంగన్వాడి, ఆశా వర్కర్,ఎఎన్ఎం సచివాలయ ఉద్యోగి లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, బాలల అభివృద్ధికి అందరూ భాగస్వాములవాలని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు పేర్కొన్నారు.